ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



రెంజల్‌లో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



నవీపేటలో ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటున్న పద్మశాలీలు

సాక్షి నెట్‌వర్క్: సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సోమవారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అక్కలు, చెల్లెల్లు తమ అన్నలు, తమ్ముళ్లకు రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఆశీర్వదించారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం తోబుట్టువులకు కట్నకానుకలు అందజేశారు. అలాగే రాఖీ పౌర్ణమి సందర్భంగా పలు మండలాలు, గ్రామాల్లో పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహించారు. యజ్ఞోపవీత కార్యక్రమం నిర్వహించి జంధ్యాలు ధరించారు. అనంతరం పద్మశాలీలు ఒకరినొకరు రాఖీలు కట్టుకున్నారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో అధికారులు, సిబ్బందికి మహిళా ఉద్యోగినులు రాఖీలు కట్టారు. విద్యాసంస్థల్లోనూ విద్యార్థినులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టారు.



ఆర్మూర్‌లో సోదరుడికి రాఖీ కడుతున్న చెల్లెలు



ఆలూర్‌లో..



ముప్కాల్ మండలం రెంజర్లలో..



ఎడపల్లి మండల కేంద్రంలో..



ముప్కాల్‌లో ఊరేగింపు నిర్వహిస్తున్న పద్మశాలీలు



ఆర్మూర్‌లో యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం నిర్వహిస్తున్న పద్మశాలీలు



వేల్పూర్‌లో..



బోధన్ ఆర్టీసీ డిపోలో డీఎం శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న మహిళా ఉద్యోగినులు



నందిపేటలో..



ఆర్మూర్ పట్టణంలో..



బోధన్ పట్టణంలో..

క్లుప్తంగా

డీపీవో ఆదేశాలు బేఖాతరు!



వేల్పూర్: అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతి అధికారి తరుణ్ కుమార్ ఆదేశాలు ఇచ్చినా, సిబ్బంది పట్టించుకోవడం లేదని లక్కోర ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని లక్కోర గ్రామం బీసీ కాలనీలో 113 నంబరు ప్లాటులో గడ్డం లక్ష్మీ రోడ్డును మూడు ఫీట్లు ఆక్రమించుకొని ప్రహరీ, మెట్ల నిర్మాణం చేపట్టారని కాలనీవాసులు గతంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన అధికారులు నివేదికను డీపీవో అందించారు. దీంతో ఆయన ఈనెల 3న అట్టి నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆదేశించారు. ఇరవై రోజులు గడుస్తున్నా మండలస్థాయి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత అధికారులను వివరణ కోరగా అక్రమ నిర్మాణం కూల్చివేత ఉన్నతాధికారుల సమక్షంలో జరగాల్సి ఉంటుందన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో 'ప్రపంచ ఫొటోగ్రఫీ డే'ను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్లు రమేష్, బలరాం, శివలను క్లబ్ సభ్యులు సన్మానించారు. పృథ్వీరాజ్, శ్రీకాంత్, నారాయణగౌడ్, రఫీయొద్దీన్, వెంకట్రాంరెడ్డి, ద్యాగ ఉదయ్, తిరుపతి, శ్రీధర్, చంద్రశేఖర్, విజయానంద్ ఉన్నారు. అలాగే జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లు ఉమాపతి, రాజేష్‌లను సన్మానించారు. నివేధన్ గుజరాతి, విశ్వనాథ్ రంగా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈజీఎస్ ప్రజావేదిక

రుద్రూర్: మండలంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఈజీఎస్ ప్రజావేదిక కార్యక్రమం ముగిసింది. బొప్పాపూర్, రాయకూర్‌లో సోమవారం ప్రజా వేదిక నిర్వహించగా, హరిత హారం మొక్కల రికార్డులకు, క్షేత్ర స్థాయిలో తేడాలున్నట్లు గుర్తించామని ఆడిట్ బృందం సభ్యులు పేర్కొన్నారు. అలాగే రాణంపల్లి, సులేమాన్‌నగర్‌లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు సోషల్ ఆడిట్‌లో వెల్లడైంది. ఆయా గ్రామాలకు సంబంధించి ఉపాధి సిబ్బందిపై చర్యలు తీసుకోనున్నట్లు సంబంధిత అధికారి సాయగౌడ్ సోమవారం వెల్లడించారు. విజిలెన్స్ అధికారి నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్, ఎంపీడీవో సురేష్ బాబు, ఎస్ఆర్‌పీలు అంజాగౌడ్, సాయిలు, ఆడిట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

లాయర్‌పై దాడి సరికాదు




బోధన్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కోర్టుకు చెందిన లాయర్ సంతోష్‌పై పోలీసులు దాడి చేయడం సరికాదని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బోధన్ బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈమేరకు పట్టణంలోని కోర్టులో సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో లాయర్ల సమావేశం నిర్వహించి, విధుల ను బహిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం ఎదుట న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాది సంతోష్‌పై పోలీసుల దాడి చట్టవిరుద్ధం, అన్యాయమన్నారు. న్యాయవాదుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని కోరా రు. అసోసియేషన్ ప్రెసిడెంట్ పోశెట్టి, సంగం, సీహెచ్‌వీ హన్మంత్‌రావు, ఈశ్వర్, కళ్యాణి ఉన్నారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: న్యాయవాది సంతోష్‌పై దాడిచేసిన బోరబండ ఎస్సై జమల్‌ను, పోలీస్ సిబ్బందిని తక్షణమే సర్వీస్ నుంచి తొలగించాలని ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బార్ అసోసియేషన్‌లో సోమవారం న్యాయవాదులతో ఆయన సమావేశం నిర్వహించి, మాట్లాడారు. అనంతరం విధులను బహిష్కరించారు. లోక భూపతిరెడ్డి, గంగారెడ్డి, జగదీశ్వర్, సురేష్, పండిత్, శ్రీధర్, తులసిదాస్,జీజి రాం , ప్రవీణ్, జగన్, రాజేశ్వర్, అశోక్ పాల్గొన్నారు.

దంచి కొట్టిన వాన



బాల్కొండ: ఉమ్మడి బాల్కొండ మండల పరిధిలో సోమవారం మధ్యాహ్నం వాన దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయి జలమయమయ్యాయి. వాగులు, ఒర్రెలు ప్రవహించాయి. పంట చేనుల్లో వర్షపు నీరు చేరి, కుంటలను తలపించింది. భారీగా వర్షం కురువడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కానీ భారీగా వర్షాలు కురిస్తే మక్కకు నష్టం వస్తుంద ఆందోళన చెందుతున్నారు.

హెల్మెట్ తప్పనిసరి వాడాలి



జర్నలిస్టు కాలనీలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఆర్మూర్‌టౌన్/బోధన్‌రూరల్/రుద్రూర్: ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. ఈమేరకు పలు మండలాల్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్మూర్‌లోని జర్నలిస్ట్‌కాలనీ అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సైలు అంజమ్మ, గంగాధర్‌లు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. బోధన్ మండలం ఏరాజ్‌పల్లి గ్రామంలో గ్రామస్తులకు హెల్మెట్ వాడకం, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై ఎస్సై రాజశేఖర్, పోలీసులు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. అలాగే నిబంధనలు పాటించని వారికి జరిమానాలు, కేసులు నమోదు చేస్తామన్నారు.



ఏరాజ్‌పల్లిలో..



కోటగిరిలో..

ఆధ్యాత్మికం..

■ సిద్ధులగుట్టపై ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకిసేవ నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదంను స్వీకరించారు.

■ ఆలయాల్లో శ్రావణ మాస పూజలు



బోధన్‌రూరల్: పట్టణంలోని వేంకటేశ్వర ఆలయం, శ్రీచక్రేశ్వర శివాలయాల్లో సోమవారం శ్రావణ మాసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చక్రేశ్వరాలయంలోని అన్నపూర్ణ మాతకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. గోవులు ప్రత్యేక పూజ నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాగణంలో శివపార్వతుల ఉత్సవమూర్తులకు పల్లకీసేవ, ప్రత్యేక హరతి కార్యక్రమాలు నిర్వహించారు. వేంకటేశ్వరాలయంలో శ్రావణ నక్షత్రయుక్త మాస కలాణోత్సవం నిర్వహించారు.

■ బ్రాహ్మణ సమాజ్ ఆధ్వర్యంలో 'ఉపాకర్మ'



బోధన్‌రూరల్: పట్టణంలోని శంకర్‌గురు మఠంలో సోమవారం బోధన్ బ్రాహ్మణ సమాజ్ ఆధ్వర్యంలో శ్రావణమాస ఉపాకర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రవీణ్ మహరాజ్, ఉమానంద్ వైద్య, మనోజ్ వైద్య, రామ్ శాస్త్రి, సునీల్ భాస్కరాచార్య ఉన్నారు.

■ ముగిసిన వేద ధర్మ ప్రచార యజ్ఞం



బోధన్: పట్టణంలోని వీక్లి మార్కెట్ సమీపంలో గల ఆర్య సమాజ్ దయానంద్ గోశాలలో ఈ నెల 17న ప్రారంభమైన శ్రావణి ఉపాకర్మ, వేద ధర్మ ప్రచార యజ్ఞం కార్యక్రమాలు సోమవారం ముగిశాయి. ఈసందర్భంగా భక్తులు సామూహిక యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

- అన్నదాతల డిమాండ్
- పలు మండలాల్లోని బ్యాంకుల ఎదుట ధర్నా

పెర్కిట్(ఆర్మూర్)/నందిపేట్(ఆర్మూర్)/మాక్లూర్/ఎడపల్లి(బోధన్): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆలూర్ మండలం దేగాం దక్కన్ గ్రామీణ బ్యాంకు ఎదుట రుణమాఫీ కాని రైతులు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే అనేక ఆంక్షలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. ఆలూర్‌లోని కెనరా బ్యాంకులో సాంకేతిక లోపం వల్ల రుణమాఫీ కాని రైతులందరికి తక్షణమే న్యాయం చేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏవో హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. నందిపేట మండలం వెల్మల్ గ్రామానికి చెందిన రైతులు రుణమాఫీ చేయాలంటూ వెల్మల్ క్రాసింగ్ రోడ్డు వద్ద రాస్తారోకో చేపట్టారు. మాక్లూర్ మండలం గుత్పలోని దక్కన్ గ్రామీణ బ్యాంక్ ఎదుట రుణమాఫీ పొందని రైతులు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎడపల్లి మండలంలో కనీసం 50 శాతం మందికి కూడా రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ్‌పాడ్ గ్రామంలోని కెనరా బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. అధికారులు స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.



దేగాం దక్కన్ గ్రామీణ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు



వెల్మల్‌లో ఆందోళన చేస్తున్న రైతులు





మాక్లూర్‌లో బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు.. మంగళ్‌పాడ్‌లో..

సమస్యలు పరిష్కరించాలి

బోధన్: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు యేశాల గంగాధర్ డిమాండ్ చేశారు. సాలూర మండలంలోని మందర్న గ్రామంలో సోమవారం వేదిక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ రూ.3వేల నుంచి రూ. 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, అమలుచేయడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. నాయకులు గైని రాములు, రాంపటేల్, సాయిలు, ఎల్లయ్య, సింగాడి లక్ష్మణ్ పాల్గొన్నారు.

కుక్క దాడిలో గాయాలు

బోధన్ టౌన్ (బోధన్): పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద బోధన్ –నిజామాబాద్ రహదారిపై చంద్రశేఖర్ అనే వ్యక్తి పై కుక్కదాడి చేసి గాయపర్చింది. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. నిజామాబాద్‌కు చెందిన చంద్రశేఖర్ బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో అంత్యక్రియలకు హాజరై ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కుక్క దాడి చేసి గాయపర్చింది. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని తిరిగి ఇంటికి వెళ్లాడు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్: పట్టణంలో సోమవారం 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న 'ఛలో హైదరాబాద్' ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని కోరారు. నాయకులు మల్లేష్, పడాల శంకర్, గంగాధర్, సలీం, పోశెట్టి పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	స్త్రీట్-2(హిందీ) - 12.45, 4.00, 7.15 ఆయ్ (తెలుగు) -10.30
స్క్రీన్-2 –	మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 9.00, 12.25, 03.50, 7.15, 10.40
స్క్రీన్-3 –	తంగలాన్ (తెలుగు) - 11.10, 5.45, 9.05 స్త్రీట్-2(హిందీ) - 2.30
స్క్రీన్-4 –	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 09.10, 12.35, 4.00, 7.25, 10.50

నిజామాబాద్ నగరంలో..

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 10.25, 4.30, 10.35 మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 1.30, 7.35
స్క్రీన్-2	స్త్రీ-2 (హిందీ)- 10.30 తంగలాన్ (తెలుగు) - 1.30, 7.35 ఆయ్ (తెలుగు) - 4.35, 10.35
స్క్రీన్-3	మిస్టర్ బచ్చన్ (తెలుగు)- 10.20, 10.40 డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)- 1.25, 7.30 స్త్రీ-2 (హిందీ) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)- 9.00, 7.05 మిస్టర్ బచ్చన్ (తెలుగు)- 12.25, 10.30 స్త్రీ-2 (హిందీ) - 3.50
స్క్రీన్-2	మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 9.10, 7.15 డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 12.35, 10.40 కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) - 4.00
స్క్రీన్-3	స్త్రీ-2 (హిందీ) - 9.50, 1.05, 10.40 ఖేల్ ఖేల్‌మే.. (హిందీ) - 4.20 తంగలాన్ (తెలుగు) - 7.20
స్క్రీన్ -4	తంగలాన్ (తెలుగు)- 9.30, 12.50, 4.10 ఆయ్ (తెలుగు)- 7.30 వేద (హిందీ)- 10.35
దేవి	కమిటీ కుర్రోళ్ళు - 11.15, 2.15 ఆయ్ (తెలుగు) - 6.15, 9.15
నటరాజ్	స్త్రీ-2 (హిందీ)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	140
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	67,525		

– నిజామాబాద్ బిజినెస్


సంక్షిప్తం

విద్యార్థినికి కలెక్టర్ అభినందన



నవీపేట: మండలంలోని బినోల పాఠశాల విద్యార్థిని భవాని ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై, తిరిగి స్వగ్రామానికి వచ్చారు. ఈసందర్భంగా సోమవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంత్ విద్యార్థినిని అభినందించారు. ఆమెతోపాటు వెంట వెళ్లిన ఉపాధ్యాయురాలు సరితను సన్మానించారు. హెచ్‌ఎం మోహన్ రెడ్డి ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మానేటీ నాగాభూషణం, ఉపాధ్యక్షుడిగా పురుషోత్తం, ప్రధాన కార్యదర్శులుగా మధు, సుదర్శన్, కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, కోశాధికారిగా సంజయ్ ఎన్నికయ్యారు.

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం..

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన ముల్క రవిదాస్ ఇటీవల ఏఈఈగా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. దీంతో సోమవారం టీఎస్ ఎంపీడీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ ఆయనను సన్మానించారు. కాంగ్రెస్‌నాయకులు ఉన్నారు.

స్టడీ సెంటర్ ప్రారంభం

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ భవనంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద స్టడీ సెంటర్‌ను సోమవారం ఎస్ఐ అనిల్‌రెడ్డి ప్రారంభించారు. తపస్ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, మండలాధ్యక్షుడు సల్లూరి కిషన్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికి రుణమాఫీ

వేల్పూర్: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని పచ్చలనడ్కుడ క్లస్టర్ ఏఈవో వినయ్ పేర్కొన్నారు. మండలంలోని పచ్చలనడ్కుడలో సోమవారం రుణమాఫీ పొందని రైతులకు విధివిధానాలపై అవగాహన కల్పించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, జల్లభూమన్న, పోగుల గంగాధర్, రమేశ్, రంజిత్‌రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బుద్దె రాజేశ్వర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

బోధన్: సాలూర గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త, సీనియర్ నాయకుడు బుద్దె రాజేశ్వర్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం గ్రామ శివారులోని చౌరస్తాలో కుటుంబ సభ్యులు, నాయకులు భూమి పూజ చేశారు. పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇల్తెపు శంకర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎండీ షకీల్, శివకాంత్ పటేల్, శ్రీనివాస్‌రావు, మిద్దెల రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హెల్మెట్లు పంపిణీ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో సోమవారం అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి కార్యాలయ సిబ్బందికి హెల్మెట్లను అందజేశారు. తన కూతురు పుట్టిన రోజు, రాఖీపౌర్ణమి సందర్భంగా హెల్మెట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా కేశవేణు జన్మదిన వేడుకలు



బోధన్‌రూరల్: మండలంలోని కల్దుర్కి గ్రామంలో సోమవారం కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ నగర అధ్యక్షుడు కేశవేణు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కురుమ సంఘం ప్రతినిధులు కేక్‌ను కట్ చేసి, సంబురాలు నిర్వహించారు. ప్రభుత్వం కేశవేణుకు మంచి హోదాను ఇచ్చి తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని వారు ఆకాంక్షించారు. సిరిగిరి రామ్, గౌర్ గొండ, అశోక్, నాగ్ గొండ, శ్రీనివాస్, గంగాధర్, మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మోస్రాలో..

వర్ని: మోస్రాలో కేశవేణు జన్మదిన వేడుకలను కురుమసంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి వేడుకలు చేశారు. సిరిగిరి భూమన్న, నారాయణ, పోశెట్టి, శ్రీను, సాయిలు, మల్లేష్, శంకర్ ఉన్నారు.

బీమా చెక్కుల పంపిణీ

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని నందిగుడి ప్రాంగణంలో సోమవారం ఎస్ఐ హరిబాబు పలువురు లబ్ధిదారులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు చెక్కులను అందజేశారు. కంపెనీ ఈడీ శ్రీనివాసరెడ్డి, ఎస్సై రాహుల్, నాయకులు నాగసురేష్, రాజు, మురళి, సతీష్, నాగేష్, మేనేజర్లు ఉన్నారు.